**AIDS** info net www.aidsinfonet.org

SAATHII
Solidarity and Action Against The HIV Infection in India

# మొలస్కమ్

# MOLLUSCUM

**Fact Sheet No. - 513**

## మొలస్కమ్ అనగా ఏమి?

మొలస్కమ్ కన్‌టేజింమోసమ్ అనేది ఒక చర్మవ్యాధి ఇది సూక్ష్మక్రిముల వలన కల్గుతుంది. ఇది చర్మం మీద చిన్న చిన్న పొక్కులుగా వస్తుంది. అవి చాలావరకు 1/2 అంగుళం పొడవులో ఉంటాయి. అవి మధ్యలో తెల్లగా గట్టిగా ఉంటాయి. కొన్ని కురుపులకి మధ్యలో చిన్న రంధ్రంలా ఉంటుంది. ఇవి చర్మం రంగులోనే ఉంటాయి. కాని మైనంలా ఉంటాయి. వీటి వలన నొప్పి దురద ఉండదు.

మొలస్కమ్ వైరస్ చాలా సాధారణంగా అందరి శరీరం మీద ఉంటుంది. ఆరోగ్యవంతమైన రోగ నిరోధక శక్తి ఈ క్రిములను అదుపులో ఉంచుతుంది. పొక్కులుగా వచ్చినా ఎక్కువ రోజులు ఉండదు. త్వరగా తగ్గిపోతుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో త్వరగా వ్యాపిస్తుంది. చాలా కాలం ఉంటుంది. దీనికి వైద్యం చేయుట కూడా కష్టం. 20% మంది ఎయిడ్స్ రోగులలో ఈ వ్యాధి వస్తుంది.

ఇది ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యకాదు. కాని చర్మం మీద వచ్చే పుండ్లు చాలా వికారంగా ఉంటాయి. అందువల్ల ఆరోగులలో మానసిక వత్తిడి కలుగుతుంది.

## మొలస్కం ఎలా వ్యాపిస్తుంది?

ఇది చాలా సులువుగా వ్యాపిస్తుంది. లైంగిక సంపర్కం వలన కూడా వ్యాపిస్తుంది. మొలస్కం శరీరంలో ఏ భాగంలోనైనా రావచ్చును.

దీని వలన వచ్చిన పుండ్లు నుండి వేరే భాగాలకు కూడా వ్యాపిస్తుంది. ఆ పుండ్లుకు ఏవైనా వస్తువులు తగిలితే ఆ వస్తువుల నుండి కూడా వ్యాపిస్తుంది.

హెచ్.ఐ.వి తో బాధ పడ్తున్న పురుషులలో ఎక్కువగా వస్తుంది. రేజర్ బ్లేడుతో షేవ్ చేసుకోవటం వల్ల వ్యాపిస్తుంది.

## మొలస్కమ్ వచ్చినట్లు ఎలా తెలుస్తుంది?

వైద్యులు దీని వలన కల్గిన పుండ్లను సులువుగా గుర్తిసారు. అవి కురుపులవలె చర్మం రంగులో మైనంలాగా ఉంటాయి. వీటి వలన నొప్పి దురద ఉండదు. దీనిలాగానే రెండు, మూడు చర్మ వ్యాధులు ఉన్నాయి. కాని అవి మొలస్కం పొక్కులు లాగా ఉండవు.

**మొలస్కంకి వైద్యం :** దీనివలన కల్గిన పొక్కులకు ఇతర పుండ్లు వలెనే వైద్యం చేస్తారు.

1. వీటిని ద్రవరూపంలో ఉన్న నైట్రోజన్‌తో గడ్డ కట్టిస్తారు. ఇది అతి సాధారణంగా చేసే వైద్యం.
2. ఈ పొక్కులను కరెంటు సూదులతో లేక లేజరు కిరణాలతో కాలుస్తారు. ఈ వైద్యం చాలా నొప్పిగా ఉంటుంది.

3. కొన్నిసార్లు కొన్ని రకాల రసాయనాలతో కూడా వైద్యం చేస్తారు. ఈ రసాయనాలు ముఖం, కంటి దగ్గర వాడరాదు.

**రసాయనాల పేర్లు :** ట్రైక్లోరో అసిటిక్ యూసిడ్, పోడోఫైలిన్ (Podojilox)

4. ఇవి చిన్న ఆపరేషన్ ద్వారా కట్‌చేస్తారు, లేదా తీసివేస్తారు. ఈ పద్ధతులు నొప్పిగా ఉంటాయి, మరియు మచ్చలు పడతాయి.

5. వీటికి వేరే కురుపులకు వైద్యం చేసిన విధానంలో వైద్యం చేస్తారు. పొక్కులకు వాడే మందులలో రెటిన్-ఎ, ఆక్యూటిన్ ఉపయోగిస్తారు. ఈ మందుల వలన చర్మంలోని నూనె పదార్థం తగ్గిపోతుంది. ఈ పద్ధతిలో పొక్కులపైన చర్మం పోయి రాలిపోతుంది. చర్మం ఎర్రగా అయి నొప్పిగా కూడా ఉంటుంది. రెటిన్-ఎ క్రిమి రూపంలో పొక్కుల మీద రాస్తారు. ఆక్యుటిన్ మాత్రల రూపంలో తీసుకుంటారు.

6. మరొక వైద్య విధానంలో సిడోఫ్లోవిర్ వంటి యాంటీ వైరల్ మందులు ఉపయోగిస్తారు. మందులు కురుపుల మీద రాస్తారు. ఈ మందుల వలన చర్మం మీద ఒక్కొక్కసారి చర్మం మీద దురదలు వస్తాయి.

**మొలస్కమ్‌ను ఎలా అరికట్టవచ్చు?**

దీనికి సంబంధించిన సూక్ష్మక్రిములు అన్ని చోట్ల ఉంటాయి. కనుక దీని నుండీ కాపాడుకోవటం చాలా కష్టం. ఎవరికైనా ఈ పొక్కులు ఉన్నట్లయితే, అవి అంటుకోకుండా/వ్యపించకుండా జాగ్రత్త పడాలి. అది శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

పొక్కులను గోక కూడదు. గడ్డం చేసేటప్పుడు కట్‌లేకుండా జాగ్రత్తపడాలి. కరెంట్ రేజరు వాడుటం వలన అది వ్యాపించ కుండా నిరోధింవచ్చు.

**మందుల వలన కలిగే సమస్యలు ?**

పొక్కులకు వాడే రెటిన్-ఎ మరియు ఆక్యుటిన్ వలన చర్మం పొడిబారిపోతుంది. యాంటీరిట్రావైరల్ మందులు వాడటం వలన చర్మం పొడిబారుతుంది. ఈ రెండు మందులు కలిపి వాడటం వలన చర్మవ్యాధులు చాలా పెద్ద సమస్యగా మారుతుంది.

**ముగింపు సమాచారం :** మొలస్కం సూక్ష్మక్రిముల వలన కలిగే చర్మవ్యాధి. దీని వలన చర్మం మీద పొక్కులు వస్తాయి. ఈ వ్యాధి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్య కాదు. కాని ఇది రావటం వలన చర్మం వికారంగా కన్పిస్తుంది. అందువలన వ్యక్తులు మానసికంగా కృంగిపోతారు. ఇది ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది. ఇది లైంగిక సంబంధాల వలన కూడా వ్యాపిస్తుంది. మీకు మొలస్కమ్ ఉన్నట్లైతే రేజరు బ్లేడుతో షేవ్ చెయ్యుట వలన ఇతర స్థానంలో కూడా అంటుకుంటాయి ఈ పొక్కులు.

వేరే ఇతర పుండ్లను తీసివేసినట్లుగానే దీని వలన వచ్చే పొక్కులను తీయవచ్చు. కాని ఒక్కొక్కసారి మరల తిరిగివస్తాయి మరల వైద్యం చెయ్యవలసి వస్తుంది.